ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

22-10-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 264 పేజీలు: 10+4 వెల: 6.50



భారత్- చైనా సరిహద్దుల్లో పెట్రోలింగ్ ఒప్పందం 5

24న ఎపి, తెలంగాణ సమస్యలపై సమావేశం 7




సోమవారం హైదరాబాద్‌లోని ఓ పరీక్షా కేంద్రంలోకి వెళ్తున్న గ్రూప్-1 అభ్యర్థులు

## మొదలైన గ్రూప్ -1

### మొదటి రోజు ఇంగ్లీష్ పరీక్ష

### అరగంట ముందే గేట్లు మూసేసిన అధికారులు

### 27 వరకు కొనసాగనున్న పరీక్షలు

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా నిర్వహిస్తున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్షలను వాయిదా వేయాలన్న అభ్యర్థుల ఆందోళనల మధ్య పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడంతో.. పరీక్షలు సాఫీగా ప్రారంభమయ్యాయి. మెయిన్స్ పరీక్షలు ఈ నెల 27 వరకు కొనసాగనున్నాయి. మొదటి రోజైన సోమవారం క్వాలిఫైయింగ్ టెస్ట్ అయిన జనరల్ ఇంగ్లీష్ పరీక్ష జరిగింది. మధ్యాహ్నం 2 గంటలకు పరీక్ష కాగా.. మధ్యాహ్నం 1.30 గంటల లోపుగా వచ్చిన అభ్యర్థులను మాత్రమే పరీక్షా కేంద్రాల్లోనికి అనుమతించారు. ఆ తరువాత వచ్చిన వారిని పోలీసులు అనుమతించలేదు. ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన కొందరు అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించలేదు. సికింద్రాబాద్‌లోని ఒక పరీక్షా కేంద్రంలో ఆలస్యంగా వచ్చిన అభ్యర్థి గోడదూకి లోనికి వెళ్లడానికి ప్రయత్నించగా పోలీసులు అరెస్టు చేసి బయటికి తీసుకొచ్చారు. సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష కొనసాగింది. మెయిన్స్ పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ కొందరు అభ్యర్థులు హైకోర్టు

>>2



## వాయిదాకి సుప్రీం నో

### నవంబర్ 20లోపు విచారణ పూర్తి చేయాలి

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించే గ్రూప్-1 పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ దాఖలైన

>>2

## ట్రాఫిక్ సమస్యకు ఎఐతో చెక్

ఫ్రెండ్లీ పోలీసింగ్ సాధారణ పౌరులకే

నేరగాళ్లపై కఠిన చర్యలు

పోలీసులకు ఇచ్చే నష్ట పరిహారం పెంపు

అమరవీరుల సంస్మరణ సభలో సిఎం రేవంత్



సోమవారం హైదరాబాద్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ సభలో సిఎం రేవంత్, డిజిపి జితేందర్, సిపి ఆనంద్

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** ఫ్రెండ్లీ పోలీసింగ్ ఇకముందు సాధారణ పౌరులకే పరిమితమని, నేరగాళ్ల విషయంలో కఠినంగా వుండాలని సిఎం రేవంత్ రెడ్డి పోలీసులను కోరారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అందరికి అమలు చేయడం వల్ల అనర్థాలు వస్తున్నందున చట్టాన్ని గౌరవించే సామాన్యులకు మాత్రమే అమలు చేయాల ని ఆయన తెలిపారు. గోషామహల్‌లోని శివకుమార్ లాల్ పోలీసు స్టేడియం వద్ద పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం అనేక విషయాలపై పోలీసు శాఖకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పటిష్టంగా వున్నపుడే అభివృద్ధి జరుగుతుందని, పెట్టుబడులు వస్తాయని, ఇవన్నీ జరగాలంటే బలమైన పోలీసు వ్యవస్థ వుండాలని ఆయన అన్నారు. తెలంగాణ పోలీసు శాఖ దేశానికే తలమానికంగా వుందని ఆయన కొనియాడారు. సైబర్ నేరాల నివారణకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో చేబడుతున్న చర్యలను ఇటీవల కేంద్రం ప్రశంసించడం ఇందుకు ఉదాహరణగా ఆయన తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టాలని, సైబర్ నేరాలను తుడిచి పెట్టాలని, ఈ విషయంలో

>>2

## 108 తరహాలో విద్యుత్ అంబులెన్స్‌లు

### టోల్ ఫ్రీ నంబర్ - 1912

### అత్యవసర సేవల కోసం ఏర్పాటు: డి.సిఎం భట్టి



సోమవారం హైదరాబాద్‌లో విద్యుత్ అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న డి.సిఎం భట్టి విక్రమార్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు21:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనిరీతిలో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు అంబులెన్స్ (108) తరహాలో ప్రత్యేక వాహనాలను సమకూర్చింది. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో విద్యుత్ సరఫరాలో ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే వెనువెంటనే పునరుద్ధరించేందుకు అంబులెన్స్ తరహాలో సిబిడి(సెంట్రల్ బ్రేక్ డౌన్) విభాగాన్ని పటిష్ట పరిచేందుకు అన్ని డివిజన్లలో ప్రత్యేక వాహనాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఇవి 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయని వివరించారు. అత్యవసర విద్యుత్ సేవల పునరుద్ధరణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాలను సోమవారం నాడు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే వినియోగదారులు 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేస్తే వెంటనే అత్యవసర సేవల సిబ్బంది అందుబాటులోకి వస్తారని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ మహానగరంలో 57 సబ్ డివిజన్లు ఉన్నాయని, ప్రతి డివిజన్‌కు ఒక వాహనాన్ని కేటాయిస్తున్నామన్నారు. రోజురోజుకు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్,వినియోగదారుల సంఖ్యకు అనుగుణంగా సేవలను విస్తరిస్తున్నామన్నారు.ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే తక్షణమే సిబ్బంది అవసరమైన యంత్ర పరికరాలతో పూర్తి

>>2



## నవంబర్ 1 నుంచి రిజిస్ట్రేషన్లకు కొత్త ఛార్జీలు

### నిబంధనల ప్రకారం యేడాదికోసారి భూముల మార్కెట్ విలువ సవరణ

### 2021లో చివరి సారిగా భూముల విలువలు, రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణలో భూమల మార్కెట్ విలువలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో నవంబరు 1 నుంచి సవరించిన రిజిస్ట్రేషన్ విలువలు అమలులోకి రానున్నాయి. కాంట్రాక్టు ఏజెన్సీ అయిన సెంటర్ ఫర్ ఎఫెక్టివ్ గవర్నెన్స్ ఆఫ్ ఇండియన్ స్టేట్స్ (సీఈజీఐఎస్) ఇచ్చే నివేదికపైనే ఆధారపడకుండా రిజిస్ట్రేషన్ శాఖ అధికారుల నుంచి కూడా ప్రతిపాదనలు పరిశీలించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. కాగా, ప్రస్తుతం చదరపు అడుగు ఫ్లాట్ ధర రిజిస్ట్రేషన్ శాఖ విలువ ప్రకారం నగరాల్లో సగటున రూ.3200గా ఉంది. దీన్ని 30శాతం రూ.960 మించకుండా పెంచే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. సాగుభూములు, స్థలాల విషయంలో ఇప్పుడున్న విలువను సవరించి గజం ధర రూ.1000 ఉంటే దాన్ని సవరించి రూ.2 వేలకు పెంచాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. తెలంగాణలో భూముల మార్కెట్ విలువను సవరించేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, వ్యవసాయేతర భూముల విలువ, స్టాంపు డ్యూటీ సవరణపై సీఎం రేవంత్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. గత ఏడాది ప్రభుత్వ ఖజానాకు వచ్చిన ఆదాయంపై అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా భూముల ధరలు అనూహ్యంగా పెరిగినా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం మాత్రం అందుకు తగ్గట్టుగా పెరగడం లేదని దీనికి గల కారణాలను విశ్లేషించాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ప్రస్తావించారు. మార్కెట్ విలువకు, భూముల వాస్తవ విక్రయ ధరకు మధ్య వ్యత్యాసం ఉండటమే ఇందుకు ప్రధాన కారణమని ఆ శాఖ అధికారులు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. కాగా, నిబంధనల ప్రకారం ప్రతీ ఏటా భూముల మార్కెట్ విలువను సవరించాల్సి ఉన్నా అది పాటించడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2021లో భూముల విలువ రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచింది. అయితే, అప్పటికి, ఇప్పటికీ చాలా చోట్ల భూముల మార్కెట్ విలువకు, అమ్మకపు దరకు భారీ వ్యత్యాసం ఉందని సమావేశంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు సీఎంకు వివరించారు. దీంతో ప్రస్తుతం రాష్ట్రంలో భూములకు రికార్డుల ప్రకారం ఉన్న ధర, వాస్తవ మార్కెట్ ధరకు ఎంత వ్యత్యాసం ఉన్నదో అధ్యయనం చేసి ఆమేరకు రిజిస్ట్రేషన్ చార్జీలు ఎంతమేరకు పెంచవచ్చో అధ్యయనం చేయాలని సూచించారు. దీంతో రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంతో పాటు రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించే దిశగా భూముల మార్కెట్ ధరలను సవరించాలని సూచించారు. రాష్ట్ర

>>2



## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

### ఐదుగురు మావోయిస్టులు మృతి

### పోలీసులకు గాయాలు

### మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో ఘటన

**చర్ల ప్రభాతవార్త:** మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా సరిహద్దు ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలోని నారాయణపూర్ జిల్లా కోపర్షి బుమ్రాగఢ్ అటవి ప్రాంతంలో బద్రతా బలగాలకు మావోయిస్టులకీ భీమర ఎదురుకాల్పులు జరిగాయి. కోప్రి భామ్రాగడ్ డివిజన్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు పెద్ద ఎత్తున సమావేశం అయ్యారన్న ఇంటిలిజెన్స్ సమాచారం మేరకు భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఇరువురి మధ్య కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఐదురుగు మావోయిస్టులు మృతి చెందారు. కాల్పుల అనంతరం ఆ ప్రాంతాన్ని పరిశీలించిన భద్రతా బలగాలకు మావోయిస్టులుల సామాగ్రి లభ్యంమైయ్యాయి. త్వరలో మహారాష్ట్రలో

>>2



తెలంగాణ భవన్‌లో సోమవారం మీడియాతో కెటిఆర్

## ప్రజలపై విద్యుత్ భారం 18 వేల కోట్లు

### విద్యుత్ నియంత్రణ మండలిని కలిసిన కెటిఆర్ బృందం

### కాంగ్రెస్, బిజెపి నేతలవి రహస్య ఒప్పందాలు: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు21:** విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలకు తిరస్కరించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) చైర్మన్ రంగారావును కలిసి వారు వినతి పత్రాన్ని అందించారు. తర్వాత తెలంగాణ భవన్‌లో మీడియాతో కెటిఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వివిధ పేర్లు చెప్పి రూ.18,500 కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపేందుకు సిద్ధమైందన్నారు. ఇంత భారీగా ప్రజలపైన విద్యుత్ భారాన్ని మోపడం దారుణం. ఇప్పటికే ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వలన వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని పారిశ్రామికరంగం వరకుఅన్ని సంక్షోభంలో కూరుకుపోయాయని కెటిఆర్ ధ్వజమెత్తారు. గృహ వినియోగదారులకు సైతం స్థిర చార్జీల పేరుతో విద్యుత్ భారం వేసేలా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని పారిశ్రామిక రంగానికి సంబంధించి అన్ని కేటగిరీలకు ఒకటే రేటు నిర్ణయించాలన్న ప్రయత్నం చేస్తుందన్నారు. ట్రూఅప్ చార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ ద్వారా

>>2



దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో పర్యటిస్తున్న తెలంగాణ మంత్రుల బృందం

## సియోల్‌లో పర్యటిస్తున్న మంత్రుల బృందం

### మాపో రిసోర్స్ రికవరీ ప్లాంట్ సందర్శన

**హైదరాబాద్, అక్టోబరు 21 ప్రభాతవార్త:** దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో తెలంగాణ మంత్రులు, అధికారుల బృందం పర్యటిస్తోంది. మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, ఎంపిలు చామల కిరణ్‌కుమార్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు ఉన్నారు. సియోల్‌లో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే మాపో రిసోర్స్ రికవరీ ప్లాంట్‌లను ఈ బృందం సందర్శించింది. మాపో ప్లాంట్‌లో రోజుకు వెయ్యి టన్నుల వ్యర్థాలను రీ సైక్లింగ్ చేసి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. వ్యర్థాల రీ సైక్లింగ్‌కు వేస్ట్ టూ ఎనర్జీ టెక్నాలజీని సియోల్ నగర పాలక సంస్థ వాడుతోంది. పర్యావరణంపై దుష్ప్రచారం పడకుండా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోంది. మరో 10 సంవత్సరాలలో పూర్తిగా భూ ఉపరితలం నుంచి తొలగించి భూగర్భంలో అతిపెద్ద ప్లాంట్‌ను నిర్మించేందుకు సియోల్ నగర పాలక సంస్థ ప్రయత్నాలు చేస్తుంది. ఈ సందర్భంగా దానకిషోర్ మాట్లాడుతూ సియోల్, హైదరాబాద్ నగర నమూనాలు ఒకేలా ఉంటాయని తెలిపారు.

>>2

## పూడికే పుత్తడి!

28317 క్యూబిక్ మీటర్ పూడిక 1టిఎంసి నీటితో సమానం

28317 క్యూబిక్ మీటర్లలో 8వేల క్యూబిక్ మీటర్ల ఇసుక

పూడికలోని ఇసుకతో రూ.1710.60 కోట్లు సీనరేజీ ఆదాయం

జిఎస్‌టి రోడ్డుపన్నులు ఆదాయంతో పాటు వ్యవసాయాభివృద్ధి

**హైదరాబాద్, అక్టోబరు 21,ప్రభాతవార్త:** తెలంగాణ నీటిపారుదలశాఖ ప్రాజెక్టుల్లో పేరుకుపోయిన పూడిక పుత్తడిగా మారి ప్రభుత్వానికి కాసుల వర్షం కురిపించబోతున్నది. రాష్ట్రంలోని159 భారీ,మధ్యతరహా ప్రాజెక్టుల్లో 280టిఎంసిల నీటిసామర్థ్యం పూడిక కారణంగా కోల్పోయామని నీటిపారుదలశాఖ గణాంకాలు వివరిస్తున్నాయి. ఈ ప్రాజెక్టుల్లో పూడిక తొలగిస్తే అందులో ఇసుక నుంచే రూ.1710 కోట్లు సీనరేజి కింద మరో 59 కోట్లు సిజిఎస్‌టి, ఎస్‌జిఎస్‌టి ద్వారా, సర్వీసుటాక్స్ రోడ్ రిపేర్ టాక్స్ కింద మరో వంద కోట్ల ఆదాయం ప్రభుత్వానికి వచ్చే అవకాశం ఉంది. ప్రాజెక్టులలో 28317 క్యూబిక్‌మీటర్ల పూడిక చేరితే ఒక టిఎంసి నీటి నిలుపుకొనే సామర్థ్యం తగ్గుతుంది. ఒక టిఎంసి నీటి పరిమాణం తగ్గించిన పూడికలో కనిష్ఠంగా 7నుంచి 8వేల క్యూబిక్ మీటర్ల ఇసుక ఉంటుంది. మిగితాది మట్టి ఇతర వ్యర్థపదార్థరాలు ఉంటాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రాజెక్టుల్లో పూడిక తీయడం అత్యధిక ప్రాధాన్యత అంశంగా తీసుకొంది. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ నేషనల్ ఫ్రేమ్ వర్క్‌కింద 14 ప్రాజెక్టులలో పూడికపై అద్యయనం చేసింది. తెలంగాణ ఇంజనీరింగ్ రిసెర్చ్‌లాబ్ 8 ప్రాజెక్టులను అధ్యయనం చేసింది. వీటిలో 18 ప్రాజెక్టులలో పూడిక తీసేందుకు ప్రభుత్వం గ్లోబల్ టెండర్లు పిలిచేందుకు సన్నద్ధం అవుతోంది. ఆధునికయంత్రాలతో పూడికనుంచి ఇసుకను వేరుచేసి దానిని కూడా విక్రయించి ప్రాజెక్టుల అభివృద్ధికి ఖర్చు చేయాలనే సంకల్పంతో నీటిపారుదలశాఖ కార్యచరణ రూపొందించుకొంటున్నట్లు తెలిసింది. గోదావరిలో సెడిమెంటేషన్ అధికంగా ఉండటంతో అక్కడి ప్రాజెక్టులో చేరిన పూడికలో అత్యధికంగా



>>7

# గ్రూప్-1పై తుదిదాకా పోరాటం

## హైకోర్టు నిర్ణయం వరకు ఫలితాలు వెల్లడించొద్దన్న సుప్రీం

### జిఒ 29, 46 తప్పని హైకోర్టులో రుజువు చేయిస్తాం: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 21:** గ్రూప్1 నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అభ్యర్థులకు జరుగుతున్న అన్యాయంపై బిఆర్ఎస్ పార్టీ చివరి వరకు పోరాడుతుందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తేల్చి చెప్పారు. జీవో 29, జీవో 46 తప్పని హైకోర్టులో రుజువు చేయిస్తామని, సమర్థవంతమైన న్యాయవాదితో వాదనలు వినిపిస్తామని కెటిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. గ్రూప్–1 అభ్యర్థుల తరఫున తమ పార్టీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణకుమార్, దాసోజు శ్రవణ్... 10 మంది గ్రూప్1 అభ్యర్థులతో కలిసి సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. తమ పిటీషన్ తరఫున కపిల్ సిబల్ బలమైన వాదనలు వినిపించారు. పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించలేదు, సోమవారం పరీక్ష ఉంది కాబట్టి... ఈ సమయంలో ఆపడం సరైంది కాదని కోర్టు భావించింది. గ్రూప్1 అభ్యర్థులు దాఖలు చేసిన రిట్ పిటీషన్ మీద హైకోర్టు నిర్ణయం తీసుకునే వరకు ఫలితాలను ప్రకటించొద్దని ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. త్వరగా విచారణ జరిపి న్యాయం చేయాలని కూడా సుప్రీంకోర్టు చెప్పిందని కెటిఆర్ తెలిపారు.

కెసిఆర్ నాయకత్వంలో జీవో 55 తీసుకొచ్చామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అభ్యర్థులకు న్యాయం జరగాలని జీవో 55 తెచ్చామన్నారు. ఓపెన్ కోటాలో కూడా రిజర్వ్‌డ్ వారికి అవకాశం కల్పించే విధంగా జీవో 55 తీసుకొచ్చామన్నారు. జీవో 29పై తాము జూన్, జూలై నుంచి మొత్తుకుం టున్నామన్నారు. అసెంబ్లీలో హరీశ్‌రావు మాట్లాడారు. ప్రెస్‌మీట్ పెట్టి ఆర్ఎస్పీ, దాసోజు శ్రవణ్ పలుమార్లు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖపు వైఖరి వల్ల గందరగోళాల మధ్య నిర్వహించారని కెటిఆర్ ధ్వజమెత్తారు. 563 పోస్టులకు 30వేల మందికి పైగా పోటీ పడుతున్నారని, వారం రోజుల పాటు పరీక్షలు రాయాలి. మనసులో ఎంతో ప్రశాంతత ఉండాలి. కానీ, ఈ ప్రభుత్వం వారిని హింసించింది. కోర్టులో కేసు ఉంది. తుది తీర్పు వచ్చేదాక ఆగండి అంటే కూడా కనికరించలేదు.

జీవో 29 రాజ్యాంగ విరుద్ధమని, కానీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. జీవో 55కి తూట్లు పొడిచింది. తెంగాణేతర పిల్లలకు ప్రయోజనం చేకూర్చేలా వ్యవహరి స్తోందని, హైకోర్టులో కూడా గ్రూప్1 అభ్యర్థులు తరఫున కొట్లాడుతామని, టాప్ లాయర్‌ను తీసుకొస్తామని కెటిఆర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిందే నిరుద్యోగులు, ఇప్పుడేమో వారిని జీవో29 తీసుకొచ్చి మోసం చేస్తున్నారని అన్నారు.

# మళ్లీ బెదరింపు కాల్‌చేస్తే నోఫ్లైజోన్‌లో చేరుస్తా..

## కఠిన చర్యలకు అనుగుణంగా చట్టంలో సవరణలు

### కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** విమానయాన భద్రత ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యతాంశమని కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. బెదరింపులకు పాల్పడేవారిని నోఫ్లై జాబితాలో చేర్చేలా చట్టాలను సవరిస్తున్నట్లు వెల్లడించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇప్పటివరకూ వచ్చిన బెదరింపులన్నీ బూటకమేనని అన్నారు. పౌర విమానయాన శాఖకు కఠినమైన ప్రోటోకాల్ ఉందని, దానినే తమ శాఖ, విమానయాన సంస్థలు అనుసరిస్తున్నట్లు తెలిపారు. ఈ బెదరింపులు వచ్చిన సమయంలో పరిస్థితి అత్యంత సునిశితంగా ఉంటుందని, అంతర్జాతీయ విధి విధానాలను అనుసరించాల్సి ఉంటుందన్నారు.



బెదరింపు కాల్స్, సోషల్‌మీడియా పోస్టులు పెట్టేవారికి జీవితఖైదు విధించేలా చట్ట పరమైన మార్పులు తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. విమానంలోకి బోర్డింగ్ అయ్యాక బెదరింపులకు పాల్పడితే ఇలాంటి శిక్ష విధించేలా ఇప్పటికే చట్టంలో సెక్షన్లు ఉన్నాయని, కానీ ఇతరప్రాంతాల్లో బెదరించిన వారికి కూడా వీటిని వర్తింపచేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. అయితే ఉగ్రకోణంపై స్పందించేందుకు కేంద్ర మంత్రి నిరాకరించారు. అక్టోబరు 14నుంచి విమానాలకు సుమారు 100కిపైగా బెదరింపులు వచ్చాయి. ఈ అంశంపై పలు వర్గాలతో సమావేశాలు నిర్వహించినట్లు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. విమానయాన భద్రత నిబంధనల సవరణ అంశాన్ని కూడా పరిశీలిస్తున్నామని తెలిపారు. 1982 సేఫ్టీ ఆఫ్ సివిల్ ఏవియేషన్‌చట్టాన్ని సవరించే అంశంపై వివిధ శాఖలతోకూడా చర్చలుజరుపుతుననట్లు తెలిపారు. గతవారం పలు విమానాలకు బెదిరింపులు రావడంతో వేరే మార్గాలకు మళ్లించామని, అత్యంత వేగంగా దిద్దుబాటుచర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. తప్పుడు బెదిరింపులే అయినా భద్రత, సురక్షిత విషయంలో రాజీలేదన్నారు. ప్రయాణీకుల ప్రాణాలేమాకు ముఖ్యమని అదే సమ యంలో ఒక్కవిమానాన్నయినా దారిమళ్లించాలనో, జాప్యం చేయాలనో మేం అనుకోవడంలేదని హోంశాఖ ఇతర ఏజెన్సీలతో కలిసి వీటిపై దర్యాప్తును వేగవంతంచేస్తున్నామని కేంద్ర మంత్రి చెప్పారు శనివారం ఒక్కరోజే 30కిపైగా విమానాలకు బాంబు బెదిరింపులు రాగా ఆదివారం ఒక్కరోజే 24 విమానాలకు వచ్చాయి. ఇండిగో, విస్తారా, ఎయిరిండియా, ఆకాశ ఎయిర్‌తోపాటు పలు అంతర్జాతీయ సర్వీసు విమానాలు కూడా ఈ జాబితాలో ఉన్నట్లు తెలిపారు. అయితే ఈవారంలో వచ్చిన ఫిర్యాదుల్లో 90శాతం బూటకపు బెదిరింపులేనని మంత్రి వివరించారు.

# పంటల డిజిటల్ సర్వేపై పునరాలోచించాలి

## వ్యవసాయ విస్తరణ అధికారుల డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణలో చేపట్టిన వ్యవసాయ పంటల డిజిటల్ సర్వేపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని వ్యవసాయ విస్తరణ అధికారులు డిమాండ్ చేశారు. ఏడేళ్ల క్రితం రాష్ట్రంలో నియమితులైన 2,100 మంది వ్యవసాయ విస్తరణ అధికారులు నియామకం జరిగిన నేపథ్యంలో హైదరాబాద్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏండ్లలో విధి నిర్వహణలో ఎదురైన అనుభవాలను చర్చించినట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఈ అడ్‌హాక్ కమిటీకి ఛైర్మన్‌గా రాజ్‌కుమార్ బచావత్, కన్వీనర్లుగా పంజాల రాజు, కల్లేపల్లి పరుశురాం, బందెల సుమన్, కల్యాణిలను నియమించారు. అదేవిధంగా రాష్ట్రంలోని 32 జిల్లాలకు కో కన్వీనర్లను ఎన్నుకున్నారు. తదుపరి అడ్‌హాక్ కమిటీ ఛైర్మన్ మాట్లాడుతూ విధి నిర్వహణలో వ్యవసాయ విస్తరణ అధికారులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నానా కష్టాలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని 49 రకాల సేవలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ తరుణంలో తమను ప్రభుత్వం డిజిటల్ సర్వే చేయమనడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు.

# వద్దంటే వాన, ధాన్యానికి లేని రక్షణ

## ధాన్యం కుప్పల వద్ద రైతుల ఇక్కట్లు



**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** రైతులు పండించిన పంటను కాపాడుకునేందుకు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. తెలంగాణలో వరి కోతలు ప్రారంభమైన ప్రస్తుత పరిస్థితిలో వద్దంటే వానలు పడుతున్నాయి. ఎప్పుడు వాతావరణం మార్పు చోటు చేసుకుంటుందో తెలియని పరిస్థితి. వర్షం కురిస్తే టార్పాలిన్లు పట్టుకొని వరికుప్పలవైపు పరుగులు పెడుతున్నారు. ధాన్యం కొద్దిగా తడిచినా నాణ్యత ప్రమాణాలు లేవని తేమ ఎక్కువగా ఉందని కోతలు పెడుతున్నారు. కుమురంభీం తిర్యాని మండలం గిన్నిధరలిలో ఆదివారం 57 మి.మి అత్యధిక వర్షం కురిసింది. నిర్మల్, భద్రాద్రి కొత్తగూడెం, నిజామాబాద్, ఆదిలాబాద్, యాదాద్రి మెదక్, సిద్దిపేట, ములుగు జిల్లాలలో ఓ మోస్తారు వర్షం కురియడంతో రైతులు తీవ్రంగా ఇక్కట్లు పడుతున్నారు. సోమవారం కూడా వరంగల్ గీసుకొండలో 72మి.మి. కాజీపేటలో 65మిమి, కరీంనగర్ చిగురుమామిడిలో 61మిమి, రాజన్నసిరిసిల్లలో 58మి.మి, మెదక్ పాతూరులో ఖమ్మం జిల్లా కొనిజర్లలో 53 మి.మి, నాగర్‌కర్నూల్, పెద్దపల్లి, నిజామాబాద్, సంగారెడ్డి, సిద్దిపేట, జిల్లాలో 36.మి.మివర్షం కురిసింది. సిద్దిపేట జిల్లా నారాయణ రావుపేటలో అత్యల్ప వర్షపాతం 36.3మిమి నమోదైంది. రైతు కుటుంబాలు ఇంటిల్లిపాదిగా వరి కుప్పల వద్దే దిగాలుగా కూర్చొంటున్నారు. కొనుగోలు కేంద్రాలలో తడిచిన ధాన్యం ఆరబెట్టుకొనేందుకు వసతులు కూడా లేకపోవడంతో తీవ్రంగా రైతులు నష్టపోవాల్సి వస్తున్నది. ఏటేటా కొనుగోలు కేంద్రా సంఖ్య పెరుగుతున్నా వసతులు మాత్రం మెరుగుపడడంలేదు. తెలంగాణలో ధాన్యం కొనుగోలుకు 7139 కొనుగోలు కేంద్రాలను సివిల్‌సప్లయ్‌శాఖ ఏర్పాటు చేశారు. ప్రతి సారి మెరుగైన వసుతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నారు కానీ చర్యలు మాత్రం శూన్యం ఈ సారి కొత్తగా మాత్రం సన్నాలకు దొడ్డ రకాలకు వేరువేరు కొనుగోలు కేంద్రానలు ఏర్పాటు చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం ఆరబెట్టుకోవడానికి ఎలాంటి ప్లాట్ఫారమ్‌లు నిర్మించలేదు. తేమ లేదని చెబితే మళ్ళీ వెనక్కి తీసుకెళ్లాల్సి పరిస్థితి నెలకొంది. కేంద్రాల వద్ద మైదాన, బహిరంగ ప్రదేశాల్లో ఆరబెడితే వర్షం ఎప్పుడు వస్తుందో తెలియదు. ఉపాధిహామి పథకంలో భాగంగా రాయితీతో కల్లాలను నిర్మించేందుకు గతంలో ఉన్న పథకం రైతులు తెలుసుకొని ఆదిశగా అడుగులువేస్తున్న క్రమంలో రెండేళ్ళక్రితం ఆ పథకం రద్దుచేశారు. దీనితో గ్రామాల్లో ధాన్యం ఆరబెట్టుకొనేందుకు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వస్తున్న ప్రస్తుత సీజన్‌లో రేకులషెడ్డులు కొనుగోలు కేంద్రాలలోఉంటే ధాన్యంకు రక్షణ దొరికేది. ప్రతిసారి సింగిల్‌విండో కేంద్రాలు ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలలో ప్లాట్‌ఫారం, వే బ్రిడ్జి రేకులషెడ్డు నిర్మిస్తామని హామిలు ఇవ్వడం పంట కొనుగోలు చేశాక ఈ ప్రతిపాదనలు అటుకెక్కించడం రివాజుగా మారింది. ఖరీఫ్‌లో 60.39లక్షల ఎకరాలలో వరిపంటను సాగుచేశారు. ప్రస్తుతం 146.28లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని అంచనవేస్తున్నారు. ఇందులో 91.28లక్షల మెట్రిక్ టన్నులధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం రంగం సిద్దం చేసుకొంది. దీనికిగాను 40లక్షల మెట్రిక్ టన్నుల గోదాములను నిల్వచేయడానికి సిద్దం చేశామని ప్రభుత్వం ప్రకటనలు చేసింది. ధాన్యం సేకరణలో పాల్గొంటున్న సింగిల్‌విండో, ఐకెపి, మెప్మా వంటి సంస్థలకు ధాన్యం నిల్వచేసుకొనే గోదాములు, వేబ్రిడ్జిలు లేవు. దీంతో కొనుగోలు చేసిన ధాన్యం లారీలు వచ్చే వరకు ఆరు బయటే నిల్వ చేయాల్సి వస్తున్నది.

**కొనుగోలు కేంద్రాల్లో కూలీల కొరత**

కొనుగోలు కేంద్రాలలో కూలీల కొరత కూడా అధికంగా ఉంది. పంట దిగుబడులను నిల్వ చేసేందుకు గ్రామాల్లో స్థలభావం కూడా ఉంది. ఎప్పుడు వర్షం పడుతుందో ఎప్పుడు పడదో తెలియని పరిస్థితి నెలకొంది. వర్షం కారణంగా వరిధాన్యమే కాదు ఇతర పంటలు మొక్క జొన్న, పత్తి కొనేవారు కరువైనారు. టార్పాలిన్లు లేవు. ధాన్యం గింజపొడవు అధికంగా ఉంటే అది కామన్ రకం అవుంది. సన్నధాన్యంకు కొలతలు చూసేందుకు ఊక తొలగించే పరికరం, వెర్నియర్ కాలిపర్స్ వంటి పరికరాలు చాలాచోట్ల అందుబాటులో లేవు. సన్నం దొడ్డు రకాలనిర్ధారణచేసే సాంకేతిక నిపుణులు కూడా అందుబాటులో లేరు.

# యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌కు సిఎం శంకుస్థాపన

## వచ్చే యేడాది నుంచి అడ్మిషన్లు

### పోలీసులను స్వప్రయోజనాలకు వాడుకున్న గత ప్రభుత్వం : మంత్రి శ్రీధర్‌బాబు



యంగ్ ఇండియా పోలీసు స్కూల్ శంకుస్థాపన కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్తా తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** నగర శివార్లలోని మంచిరేవుల వద్ద వున్న గ్రే హౌండ్స్ విభాగంలో పోలీసులు, అగ్నిమాపక విభాగం, అబ్కారీ, ఎస్‌పిఎఫ్, జైళ్ల శాఖ అధికారులు, సిబ్బంది పిల్లల కోసం 50 ఎకరాలలో నిర్మిస్తున్న అధునాతన పాఠశాలకు సోమవారం సాయంత్రం సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. యంగ్ ఇండియా పోలీసు స్కూల్ పేరిట ఈ అధునాతన పాఠశాలను నిర్మిస్తున్నట్లు ఈ సందర్భంగా సిఎం తెలిపారు. వచ్చే ఏడాది విద్యా సంవత్సరం నుంచి ఈ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయని, మొదటి విడతగా ఒకటవ తరగతి నుంచి ఎనిమిదవ తరగతి వరకు వుంటుందని, ఆ తరువాత దశల వారిగా డిగ్రి, పిజి వరకు విస్తరిస్తామని ఆయన తెలిపారు. నేషనల్ డిఫెన్స్ అకాడమి తరహాలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో మౌలిక వసతులతో యంగ్ ఇండియా పోలీసు స్కూల్ వుంటుందని సిఎం తెలిపారు. హోం గార్డుల నుంచి డిజిపి స్థాయి అధికారుల పిల్లలకు ఈ పాఠశాలలో ఉచిత విద్యను అందిస్తామని ఆయన తెలిపారు. పోలీసుల సమస్యలను పరిష్కరించేందుకు తమ సర్కారు ఎల్లవేళలా సిద్దంగా వుందని ఆయన వెల్లడించారు. పోలీసు ఉద్యోగం అంటే ఆషామాషీ కాదని, ఎంతో బాధ్యతతో కూడుకున్నదని సిఎం తెలిపారు. మంత్రి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం స్వప్రయోజనాలకు పోలీసులను వాడుకుందని ఆరోపించారు. తమ ప్రభుత్వం పోలీసుల సం క్షేమం కోసం అనేక నిర్ణయాలు తీసుకుందని. ఇందులో భాగంగా పోలీసు యూనిఫాం కలిగి సిబ్బంది పిల్లల కోసం ప్రత్యేకంగా యంగ్ ఇండియా పోలీసు స్కూల్ పేరి ట అధునాతన మౌలిక వసతులతో పాఠశాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు. ప్రజలకు నిరంతరం సేవ చేస్తున్న పోలీసులను ఆయన అభినందించారు. రాష్ట్రంలో యువత కోసం మొదట యంగ్ ఇండియా యూనివర్శిటీని ఏర్పాటు చేయగా ఇప్పుడు పోలీసుల పిల్లల కోసం యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌ను నెలకొల్పు తు న్నామని మంత్రి తెలిపారు. ఈ పాఠశాల కోసం సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకున్నారని, ఇటువంటి పాఠశాల దేశంలో ఎక్కడా లేదని ఆయన తెలిపారు. యూనిఫాం సిబ్బంది ప్రజలకు ఎంతో సేవ చేస్తున్న క్రమంలో వారి పిల్లల కోసం ఈ తరహా పాఠశాలను ఏ ర్పాటు చేయడం ఆనందకరమని అన్నారు. భవిష్య త్తులో ఈ పాఠశాల నుంచి వచ్చిన విద్యార్థులు గొప్ప వారుగా సమాజానికి సేవలందించాలని ఆయన అభిలషించారు. గత ప్రభుత్వం కనీసం గ్రూప్ వన్ పరీక్షలు కూ డా నిర్వహించలేక పోయిందని, తాము ఏకంగా ఉద్యోగాలనే భర్తీ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ పాఠశాలకు అక్టోబరు 21వ తేదీన శంకుస్థాప చేయనున్నట్లు ఇం తకు ముందే సిఎం ప్రకటించగా దీనికి అనుగుణంగానే సోమవారం ఉదయం సచివాలయం నుంచి జిఓ విడుదలయ్యింది. అనంతరం సాయంత్రం నాలుగున్నర గంటల కు సిఎం రేవంత్ రెడ్డి సహచర మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి గ్రే హౌండ్స్ అకాడమికి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారితో పాటు హోం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్తా, డిజిపి జి తేందర్, సిటీ కొత్వాల్ ఆనంద్, గ్రే హౌండ్స్ అదనపు డిజి స్టీఫెన్ రవీంద్ర, సైబరాబాద్ కొత్వాల్ అవినాష్ మొహంతి తదితరులు హాజరయ్యారు.

# ఇవిఎంలను హ్యాక్ చేస్తారు.. బ్యాలట్ పత్రాలే నయం

## టెస్లా అధినేత ఎలాన్‌మస్క్



**వాషింగ్టన్, అక్టోబరు 21:** అమెరికా అధ్యక్ష ఎన్నికలకు రెండు వారాలు మాత్రమే వ్యవధి ఉన్న తరుణంలో అటు అభ్యర్థులు, ఇటు అభ్యర్థుల తరపున మద్దతుదారులు ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్‌ట్రంప్‌కు మద్దతిస్తున్న టెస్లా అధినేత ఎలాన్‌మస్క్ ఎన్నికల్లో ఈవీఎంలకంటే బ్యాలట్ పత్రాలే నయం అని వ్యాఖ్యలు చేసారు. ఈవీఎంలను సులభంగా హ్యాక్‌చేసే ప్రమాదం ఉందని, అదే బ్యాలట్ పత్రాలయితే ఓటర్లు యధేచ్ఛగా నిష్పాక్షికంగా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోగలుగుతారని అన్నారు. ఈవిఎంలు ఎన్నికల్లో రిగ్గింగ్ చేస్తున్నారని, కృత్రిమ మేధ పరిజ్ఞానంతో ఈవీఎంలను హ్యాక్ చేయవచ్చన్నారు. బ్యాలట్ పత్రంతో నిర్వహిస్తే చేత్తో ఓట్ల లెక్కింపు ఎన్నికలను ఎలాన్ మస్క్ సమర్థించారు. పెన్సిల్వేనియాలో ఒక ప్రచార సభలోమస్క్ మాట్లాడుతూ నేను ఒక టెక్నాలజిస్ట్ అని కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌ను సులభంగా హ్యాక్ చేయవచ్చని అన్నారు. ఎన్నికల్లో డొమినియన్ కంపెనీ ఇవిఎంల వాడకాన్ని మస్క్ వ్యతిరేకించారు. దేశమంతా బ్యాలట్ పేపర్‌తో ఎన్నికలను నిర్వహించాలని ఆయన సూచించారు. ఎన్నికల ప్రచారంకోసం ట్రంప్‌కు భారీ స్థాయిలో నిధులిస్తానని ప్రకటించిన మస్క్ డెమొక్రట్ అభ్యర్థికంటే రిపబ్లికన్ అభ్యర్థి ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవికి అన్నివిధాలా అర్హులని ప్రచారం హోరెత్తించారు.

# నేడు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సెర్చ్ కమిటీ సమావేశం

## 4న జరగాల్సి ఉండగా వాయిదాపడిన భేటీ

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఉపకులపతి నియామకం కోసం ఏర్పాటు చేసిన సెర్చ్ కమిటీ సమావేశం నేడు(మంగళవారం) జరగనుంది. ఈ నెల 4న సెర్చ్ కమిటీ సమావేశం జరగాల్సి ఉండగా.. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) నామినీ అందుబాటులో లేకపోవడంతో సమావేశం వాయిదా పడింది. ఈ నేపథ్యంలో సమావేశం నేడు జరగనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలోని 8 యూనివర్సిటీలకి సెర్చ్ కమిటీలు జరగగా.. అంబేద్కర్ ఓపెన్ వర్సిటీతోపాటు జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ సెర్చ్ కమిటీలు వాయిదా పడ్డాయి. అయితే గతంలోనే పూర్తయిన 8 యూనివర్సిటీల్లో 7 యూనివర్సిటీలకి వీసీలని సైతం ఈ నెల 18న నియమించారు. జేఎన్‌టీయూకి తప్ప మిగిలిన 7 యూనివర్సిటీలకి వీసలను నియమించారు. ఈ నేపథ్యంలో ఈ రోజు అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ వీసీ నియామకం కోసం సెర్చ్ కమిటీ జరగనుంది.

# పతిష్టమైన విద్యావిధానం కోసమే విద్యా కమిషన్ : ప్రొ. పిఎల్ విశ్వేశ్వరరావు

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త :** విద్యా రంగంలో తనకున్న 40 సంవత్సరాల అనుభవాన్ని ఉపయోగించి ఉన్నత విద్యలో సంస్కరణలు తీసు కొస్తానని విద్యాకమిషన్ సభ్యులుగా నియమితులైన ప్రొ.పీఎల్ విశ్వేశ్వరరావు అన్నారు. తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులుగా నియమితులైన ప్రొ.పీఎల్‌ని సోమవారం టీజేఎస్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జన సమితి ఏర్పాటైనప్పటి నుంచి విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టిన నాటి నుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారంపై దృష్టి సారించిందనీ, ఇందులో భాగంగానే విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం మాట్లాడుతూ రాష్ట్రంలో అస్తవ్యస్తంగా మారిన విద్యా విధానాన్ని పటిష్టమైన పద్దతిలో నడిపించడం ధ్యేయంగా ప్రభుత్వం విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రంలో ప్రాథమిక విద్య నుంచి హయ్యర్ ఎడ్యుకేషన్ వరకు సమూల మార్పులు చేపట్టి పేద, బడుగు బలహీన వర్గాల వారందరికీ సముచిత న్యాయం కల్పించే దిశగా విద్యా కమిషన్ సూచించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# పథకాల అమలులో ప్రభుత్వం విఫలం

## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలను అమలుచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత రెండు మూడు నెలలుగా ప్రభుత్వం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ప్రజల్లో అభాసుపాలవుతున్నాయి.

కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏం చేయాలో తెలియని పరిస్థితిలో సెన్షేషనల్ కామెంట్స్‌తో ప్రజలను అయోమయానికి గురిచేస్తుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ హైకమాండ్‌కు కప్పం కట్టడానికి ఒక్కో నెల ఎత్తుగడ వేస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. మేనిఫెస్టో అనేది భగవద్గీత లాంటిది అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తమ మేనిఫెస్టోలోని అంశాలను, హామీలను నెరవేర్చి తరువాత కొతనత అంశాలను ఎజెండాగా తీసుకుంటుందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో అంశాలను పక్కనపెట్టి కొత్తగా సెన్షేషనల్ విషయాలను తెరపైకి తెస్తోందన్నారు.

# ఎప్‌సెట్(బైపిసి) కౌన్సెలింగ్‌కు 15,510 మంది దరఖాస్తు

## రేపటి వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగింపు

### 460 మంది వెబ్‌ఆప్షన్లు, 25 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం

### 28న సీట్ల కేటాయింపు, 9,531 సీట్లకు కౌన్సెలింగ్

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్‌లో బైపీసీ గ్రూపుకు సంబంధించిన విద్యార్థుల కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా ఎపి సెట్– 2024లో (బైపీసీ) విభాగంలో కౌన్సెలింగ్‌కి 15,510 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 19 నుంచి కౌన్సెలింగ్ ప్రారం భమైన విషయం తెలిసిందే. సోమవారం నుంచి విద్యార్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభమైంది. ఈ నెల 23 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగ నుంది. ఎప్‌సెట్(బైపీపీ) కౌన్సెలింగ్‌లో భాగంగా.. బీ ఫార్మసీతో పాటు, ఫార్మా డీ, బయోటెక్నాలజీ, బయో మెడికల్ ఇంజినీరింగ్, ఫార్మాస్యూటికల్ ఇంజినీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్లను చేపట్టను న్నారు. సోమవారం నుంచి ప్రారంభమైన వెబ్ ఆప్షన్లకి 460 మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్లను ఇచ్చారు.

అన్ని కోర్సుల్లో కలిపి 9531 సీట్ల కోసం కౌన్సెలింగ్ ప్రక్రియను కొనసాగిస్తున్నారు. నేటి(మంగళవారం) వరకు ఆన్‌లైన్‌లో అభ్యర్థి వివరాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ నెల 25 వరకు విద్యార్థులకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశమిచ్చారు. ఈ నెల 28న మొదటి విడత సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 28 నుంచి 30 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్‌న చేయాల్సి ఉంటుంది.

212 బీ ఫార్మసీ కాలేజీల్లో 7835 సీట్లు.. 72 ఫార్మాడీ కాలేజీల్లో 1449 సీట్లు అందుబాటులో ఉన్నాయి. రెండు కా లేజీల్లో 51 బయో మెడికల్ ఇంజినీరింగ్ సీట్లు.. 4 కాలే జీల్లో 166 బయో టెక్నాలజీ సీట్లతోపాటు ఒక కాలేజీలో 30ఫార్మాస్యూటికల్ సీట్లు అందుబాటులో ఉన్నాయి.

# ఇరాన్‌కు పారిపోయిన హెజ్‌బొల్లా డిప్యూటీ చీఫ్



**బీరూట్, అక్టోబరు 21:** లెబనాన్‌పై ఇజ్రాయెల్ సైన్యం భారీ స్థాయిలో దాడులు కొనసాగుతున్న క్రమంలో హెజ్‌బొల్లా డిప్యూటి చీఫ్ ఉన్న నయీమ్ ఖాసిమ్ ప్రాణభయంతో లెబనాన్‌ను విడిచి పారి పోయినట్లు ఇజ్రాయెల్ గుర్తిం చింది. డిప్యూటీచీఫ్ ఖాసిమ్ ఇరాన్‌కు పారిపోయినట్లు అంతర్జాతీయ పత్రికల్లో కథనాలు వస్తున్నాయి. ఇపుడు హెజ్‌బొల్లా ఆర్థిక మూలాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ ఏకకాలంలో విభిన్న దాడులకు ఉపక్రమించింది. ఈ క్రమంలోనే హెజ్‌బొల్లా డిప్యూటీచీఫ్ నయీమ్ అక్టోబరు ఐదోతేదీనే బీరూట్‌ఋ విడిచి పెట్టినట్లు వార్తలు వచ్చాయి. యుఎఇకి చెందిన ఎరెమ్‌న్యూస్ ప్రసారంచేసింది. లెబనాన్; సిరియా పర్యటనకు వెళ్లిన ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరగచి విమానంలోనే ఆయన బీరూట్ నుంచి ఇరాన్‌కువెళ్లినట్లు తెలు స్తోంది. ఇజ్రాయెల్ ఆయనను హత్యచేసే ఛాన్స్ ఉండటంతో ఇస్లామిక్ రిపబ్లిక్‌నేతల హెచ్చరికలతోనే నయీమ్ ఖాసిమ్ లెబనాన్‌ను వదిలేసినట్లు వెల్లడించింది. గత సెప్టెంబరు 27న ఇజ్రాయెల్ దాడుల్లో హెజ్‌బొల్లా చీఫ్ నస్రల్లా చనిపోయాడు. నస్రల్లా మృతి తర్వాత నయీమ్ ఖాసిమ్ మూడుసార్లు మాట్లాడాడు. అందులో ఒకటి బీరూట్‌నుంచి కాగా మిగిలిరెండుసార్లు టెహ్రాన్‌నుంచి మాట్లాడారని ఈ పత్రికలు ఉటంకించాయి.

నస్రల్లా మరణం తర్వాత ఇజ్రాయెల్ ప్రైమ్‌టార్గెట్‌గా నయీమ్ ఉన్నాడు. దీనితో ఆయన ప్రాణభయంతో లెబనాన్‌నుంచి ఇరాన్‌పారిపోయాడు. మిలిటెంట్ గ్రూపుల్లో ఒకటైన షియా రాజకీయ పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో నయీమ్‌ఖాసిమ్ ఒకడు. ఇజ్రాయెల్ టార్గెట్ ఉందన్న సమాచారంతోనే నస్రల్లా అజ్ఞాతంలోకి వెళ్లిన తర్వాతసభలు, ఇంటర్వ్యూలు ఇతర బహిరంగ కార్యక్రమాల్లో డిప్యూటి చీఫ్ నయీమ్‌ఖాసిమ్ నిర్వహించాడు.

నస్రల్లా మరణం తర్వాత హెజ్‌బొల్లా చీఫ్ బాధ్యతలు ఖాసిమ్‌కు అప్పగించినట్లు విశ్వసనీయ సమాచారం.


తెలంగాణ ప్రభుత్వం
నగరపాలక సంస్థ కార్యాలయము, మీర్‌పేట్, రంగారెడ్డి జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
నెం.ఇ1/ఎమ్.ఎమ్.సి./టెండర్ నోటీసు-09/2024-25 తేది: 19.10.2024
మీర్‌పేట్ నగరపాలక సంస్థ యందు సాధారణ నిధుల నుండి ఈ క్రింద తెలిపిన ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫామ్ ద్వారా టెండర్లు పిలువడమైనది. 1. పనుల సంఖ్య : (01). 2. పనుల విలువ : రూ.15.00 లక్షలు. 3. బిడ్స్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 21.10.2024 సా.05.00గం.లకు. 4. బిడ్స్ డౌన్‌లోడింగ్ సమర్పించుటకు చివరి తేది: 24.10.2024 ఉ.10.30గం.లకు. 5. ప్రైస్ బిడ్ తెరచు తేది మరియు : 24.10.2024 ఉ.10.31 గం.లకు. మిగతా వివరములకు కార్యాలయ పని వేళల యందు ఫోన్ నెం. 8555870616, 7331147292నకు సంప్రదించగలరు.
సం/-. కమిషనర్, నగరపాలక సంస్థ, మీర్‌పేట్.
DIPR.NO. 5601-PP/CL/ADVT/1/2024-25 తేది: 21.10.2024




తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్
జిల్లా మేనేజర్ కార్యాలయము : సిద్దిపేట
స్వల్పకాలిక ఇ-టెండరు ప్రకటన (స్టేజ్-II)
లేఖ నం.679/SDPT/PDS/St-II/Tenders/2023-25 తేది: 21.10.2024
తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, జిల్లా కార్యాలయము, సిద్దిపేట వారు మండల స్థాయి గోదాముల నుండి సంబంధిత మండలములలో గల చౌక ధరల దుకాణములకు బియ్యం మరియు ఇతర నిత్యావసర సరుకులు రవాణా చేయుటకు, MDM బియ్యం స్కూల్ పాయింట్ వద్దకు మరియు ICDS బియ్యం అంగన్వాడీ కేంద్రాల వరకు 2023-2025 సంవత్సరమునకు అనగా 01-10-2023 నుండి 30-09-2025 వరకు గాను ఫ్లాట్ రేట్ ప్రకారము (క్వింటాలు ఒక్కంటికి దూరంతో సంబంధం లేకుండా) ఈ దిగువ తెలుపబడిన అన్ని MLS POINTS కు టెండర్లు కోరుచున్నారు. మండల స్థాయి గోదాములు :- 1) సిద్దిపేట 2) గజ్వేల్ 3) చేర్యాల 4) తొగుట 5) మిరుదొడ్డి. ఆసక్తి గలవారు, టెండరు ఫారములు (బదిలీకి వీలులేని) మరియు నియమ నిబంధనల కొరకు రూ.10,000/- (తిరిగి చెల్లించబడనివి) చొప్పున District Manager, TSCSCL Siddipet గారి పేరు మీద డిడి చెల్లించి eprocurement.telangana.gov.in లో రిజిస్టర్ చేయించుకుని డౌన్‌లోడ్ చేసుకోగలరు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ కోసం ప్రారంభ తేది: 22.10.2024, ఉ.11.30గం. ఆన్‌లైన్‌లో టెండర్ సమర్పణకు చివరి తేది: 27.10.2024, సా.5.00గం. టెండరు ప్రతులు జిల్లా కార్యాలయాలలో సమర్పణకు చివరి తేది: 28.10.2024 ఉ.11.00గం. సంప్రదింపు వివరములు : 7995050736.
సం/-. అదనపు కలెక్టర్ మరియు అధికార రీత్యా కార్యనిర్వహణ అధికారి, తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్, సిద్దిపేట.
DIPR.NO. 5627-PP/CL/ADVT/1/2024-25 తేది: 21.10.2024

కోల్ బేరింగ్ ప్రాంతాల్లో కాలుష్యం విస్తరించకుండా

## అటవీకరణపై దృష్టి సారించాలి

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** కోల్ బేరింగ్ ప్రాంతాలలో కాలుష్యం విస్తరించకుండా అటవీకరణపై దృష్టిసారించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఢిల్లీలోని స్కోప్ కాంప్లెక్స్ ఆవరణలో ఎండిఓలతో జరిగిన వర్క్‌షాప్‌లో పాల్గొని ఎండిఓలకు స్టార్ రేటింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆదేశాల ఆధారంగా మేం లక్ష్యాలను నిర్దేశిస్తామన్నారు. మీరు వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేస్తారు. ఇది మొదటి ప్రయత్నం అన్నారు. రానున్న రెండు రోజుల పాటు ఇలాంటి సమన్వయ సమావేశాలను నిర్వహించుకుందామన్నారు. రానున్న రోజుల్లో దేశంలో ఎదురయ్యే పవర్ డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి జరగాల్సిన అవసరం ఉందన్నారు. బొగ్గు లేకుండా విద్యుత్ ఉత్పత్తిసాధ్యం కాదు. అందుకోసం బొగ్గు ఉత్పత్తిని పెంచే దిశగా మరింత కృషి జరగాలన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే కార్మికుల సంక్షేమం, గనుల కోసం భూములు వదిలి వెళ్లున్న వారందరి సంక్షేమం గురించి ఆలోచించాలన్నారు. స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలి. ఎండిఓలు తమ ప్రాంతం నుంచి ఉదోనయగాలు తెచ్చుకుంటామని అనుకోవద్దు అన్నారు. పర్మినెంట్ ఉద్యోగాలు ఇస్తారా? కాంట్రాక్ట్ ఉద్యోగాలిస్తారా? మీ ఇష్టం కానీ స్థానికులకు ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అదే సమయంలో పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. మైనింగ్ పూర్తయిన గనులను మూసివేయడాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలన్నారు.



## ఆలయాలపై దాడులు అరికట్టాలి

### గవర్నర్ జిష్ణుదేవ్‌ను కలిసిన బిజెపి ఎంపిలు

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆలయాలపై దాడులు జరుగుతున్నాయని, వాటిని అరికట్టాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను బిజెపి నేతలు కోరారు. సోమవారం గవర్నర్‌ను ఎంపిలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రఘునందన్‌రావు, బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు నేతలు కలిశారు. రాష్ట్రంలో ఆలయాలపై జరుగుతున్న దాడులను వివరించారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ధార్మిక సంఘాల నేతలపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు. వాటిని ఎత్తివేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో నిఘా వ్యవస్థ పనిచేస్తుందా అంటూ ప్రశ్నించారు. దేవాలయాలపై దాడులు జరుగుతుంటే సిఎం ఎందుకు స్పందించడం లేదన్నారు.

## పోలీస్ విచారణకు రమ్మన్నందుకే వెనక్కి పిలిపించాం

### దౌత్యవేత్తల రీకాల్‌పై విదేశాంగమంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** భారత దౌత్యవేత్తలపై కెనడా ప్రభుత్వ చర్యలతో రెండుదేశాలమధ్య సంబంధాలు తీవ్రస్థాయిలో దెబ్బతిన్నాయి. కెనడా పోలీసుల విచారణలో భారత హైకమిషనర్ పాల్గొనాలని కెనడా ప్రభుత్వం కోరడాన్ని భారత్ తీవ్రంగా తప్పుపట్టింది. అందువల్లనే మన హైకమిషనర్‌తోపాటు దౌత్యవేత్తలను వెనక్కిపిలిపించామని ఆయన చెప్పారు. ఆదేశంతో సంబంధాలనుప్రస్తుతం అంచనావేయాలేమన్నారు. పోలీసు విచారణలో భారత హైకమిషనర్ పాల్గొనాలని కెనడా కోరిందని అందుకే మన హైకమిషనర్‌తోపాటు దౌత్యవేత్తలను ఉపసంహరించుకోడాన్నే మంచిదని భావించామని అన్నారు. దౌత్యవేత్తల సంక్షేమం, భద్రతకు సంబంధించి కెనడాలో ఏంజరుగుతున్నదన్న అంశాలు తెలుసుకోవడం కెనడాకు ఇబ్బందికరాంగా మారినట్లు స్పష్టం అవుతున్నదని, అదేభారత్‌లోకెనడా దౌత్యవేత్తలు మన సైన్యం పోలీసుల సమాచారాన్ని స్వేచ్ఛగా సేకరించడంనిర్దేశితపౌరులను కెనడాలో అడ్డుకునేందుకు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోదని కెనడాపై విదేశాంగమంత్రి మండిపడ్డారు. కెనడాలోనుభారత్‌లోకూడా వారి తీరు భిన్నంగా ఉందని, భారత్‌కు చెందిన నాయకులు, దౌత్యవేత్తలను బహిరంగంగానే బెదిరిస్తున్నారని అదే మనం చెపితే వాక్‌స్వాతంత్ర్యం అంటున్నారన్నారుజ భారత హైకమిషనర్‌ను బెదిరించినాభావప్రకటనాస్వేచ్ఛ కిందకు వస్తుందని అంటున్నారన్నారు. అదేభారత్‌లోని కెనడా దౌత్యవేత్త సౌత్‌బ్లాక్‌నుంచి కోపంతో బయటకు వచ్చారని ఒకజర్నలిస్టు అంటేమాత్రం విదేశీ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూన్నరని విమర్శిస్తున్నారని మంత్రి ఎద్దేవాచేసారు. 1945 తర్వాత ప్రపంచంపై పాశ్చాత్యదేశాలప్రనభావం ఎక్కువగా ఉండేదన్న జై శంకర్ గత 20-25 ఏళ్లలోపరిస్థితుల్లో మార్పు వచ్చిందన్నారు.

# హైదరాబాద్‌లో ట్రావెల్స్ బస్సుల ఇష్టారాజ్యం

- రహదారులపై భారీగా ట్రాఫిక్‌జామ్‌లు
- పికప్ పాయింట్ల కోసం ఎక్కడపడితే అక్కడ బస్సులను గంటల తరబడి ఆపుతున్న నిర్వాహకులు
- చోద్యం చూస్తున్న పోలీసులు




**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివారు ప్రాంతాలలో ట్రావెల్స్ బస్సులతో కొత్త రకం ట్రాఫిక్ జాంలు తలెత్తుతున్నాయి. నిబంధనలను బేఖాతరు చేస్తూ రాత్రి ఏడు గంటల నుంచే ట్రావెల్స్ బస్సులు గ్రేటర్ పరిధిలోని రహదారులపై రాకపోకలు సాగించడం, పికప్ పాయింట్ల కోసం ఎక్కడపడితే అక్కడ బస్సులను గంటల తరబడి ఆపుతుండడంతో ఆ మార్గాలలో ప్రయాణించే వాహనదారులతో పాటు సమీపంలోని బస్తీల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ట్రావె ల్స్ బస్సుల ఇష్టారాజ్య పరిస్థితులకు బ్రేక్ వేయాలని ఆయా ప్రాంతాల ప్రజలు పదే పదే కోరుతున్నా పోలీసులు మాత్రం చోద్యం చూస్తున్నారు.

హైదరాబాద్ మహా నగరం అంతకంతకూ విస్తరిస్తుండడంతో ఇదే సమయంలో దేశ విదేశాలకు చెందిన లక్షలాది మంది ఇక్కడ ఉద్యోగాలు చేయడం తెలిసిందే. వేరే ప్రాంతాలకు చెందిన వారు తమ తమ ప్రాంతాలకు వెళ్లేందుకు రైళ్లకంటే ట్రావెల్స్ బస్సులను ఎక్కువగా ఇష్టపడుతుండడంతో వీటికి గడచిన కొన్నేళ్లుగా విపరీతమైన డి మాండ్ ఏర్పడింది. హైదరాబాద్ నుంచి దేశంలోని అనేక ప్రాంతాలకు నిత్యం వేలాది బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయంటే పరిస్థితులను ఊహించుకోవచ్చు. హైద రాబాద్ నుంచి బెంగళూరు, చెన్నై, షిరిడి, ముంబాయితో పాటు ఎపిలోని అన్ని పట్టణాలు, దక్షిణాది రాష్ట్రాలలోని అన్ని ముఖ్య నగరాలకు ఇక్కడి నుంచి బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో నిత్యం లక్ష మందికి పైగా ప్రయాణీకులు ట్రావెల్స్ బస్సుల్లో రాకపోకలు సాగిస్తున్నారు. కాగా వీరిని పికప్ చేసుకునేందు కు ట్రావెల్స్ నిర్వాహకులు జంట నగరాలు, శివార్లలో పదుల సంఖ్యలో పికప్ పాయింట్లను ఏర్పాటు చేసుకున్నారు. ఈ పికప్ పాయింట్లకు ఆయా ప్రాంతాల పోలీసు ల నుంచి కానీ రవాణా శాఖ నుంచి కానీ ఎలాంటి అనుమతులు లేక పోవడం గమనార్హం. ఉదాహరణకు కూకట్‌పల్లి, జీడిమెట్ల నుంచి విజయవాడ తిరుపతి, బెంగళూరు పట్టణాలకు వెళ్లే బస్సులు నగరం నుంచి శివారు ప్రాంతాలకు దాటే క్రమంలో కనీసం 20కిపైగా పికప్ పాయింట్ల నుంచి ప్రయాణీకులను ఎక్కించుకుంటున్నా యి. సచివాలయం, లిబర్టీ, లక్డికాపూల్, మెహదీపట్నం, రేతిబౌలిల నుంచి కూడా పదుల సంఖ్యలో బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ బస్సుల వల్ల ట్రాఫిక్ జాంలు తప్పడం లేదు. ట్రావెల్స్ బస్సుల నిర్వాహకులు తమ ప్రయాణీకులను తరలించేందుకు మినీ బస్సులు, కార్లు అడ్డదిడ్డంగా రోడ్లపై నిలుపుతుండడంతో అసలే రద్దీగా వుండే ప్రధాన మార్గాలు మరింత ట్రాఫిక్ జాంలకు దారితీస్తోంది. ఇదే సమయంలో ట్యాంక్‌బండ్, సచివాలయం, లిబర్టీ, బషీర్‌బాగ్, సికింద్రాబాద్ తదితర ప్రాంతాలలోనూ ట్రావెల్స్ బస్సుల రాకపోకలతో వాహనదారులతో పాటు సమీపంలోని బస్తీ వాసులకు ఇక్కట్లు తప్పడం లేదు. పికప్ పాయింట్లన్నీ ట్రాఫిక్ రద్దీ ఎక్కువ గా వున్న ప్రాంతాలలో వుండడంతో ప్రైవేటు బస్సులు ఆగగానే ఒక్కసారిగా ట్రాఫిక్ స్తంభించి పోతోంది. ట్రావెల్స్ బస్సులు వచ్చేందుకు పావుగంట ముందు మినీ బ స్సులు రోడ్లపై తిష్టవేస్తాయి. ఈ బస్సుల వెనకాల లేదా పక్కనే ట్రావెల్స్ బస్సులను డ్రైవర్లు ఆపుతున్నారు. దీంతో ఆయా ప్రాంతాలలో గంటల తరపడి ట్రాఫిక్ నిలిచిపోతూ వాహదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. వాస్తవానికి రాత్రి పది గంటల తరువాతే ట్రావెల్స్ బస్సులు నగర రోడ్లపై రావాలని నిబంధన వున్నా కొన్న నెలలుగా ఏడు గంటల నుంచే వస్తుండడం విశేషం. దీనివల్ల గ్రేటర్ పరిధిలో రహదారులు ట్రావెల్స్ బస్సుల కారణంగా ట్రాఫిక్ జాంలలో చిక్కుకుంటున్నాయి. ఈ విషయంలో ఆయా ప్రాంతాల పోలీసులు గప్‌చిప్‌గా వుంటుండడం విమర్శలకు తావిస్తోంది.

**శివారు ప్రాంతాలకు తరలింపు ఎప్పుడు?**

ఇదిలావుండగా ట్రావెల్స్ బస్సులను నగరంలోకి రాకుండా, పూర్తిగా శివారు ప్రాంతాల నుంచి బయలు దేరేందుకు వీలుగా ప్రభుత్వం 12 ఏళ్ల క్రితం రూపొందించిన ప్రణాళిక అతీగతీ లేకుండా పోయింది. శివార్లలో వున్న ప్రభుత్వ భూములను ఇందుకోసం సర్వే కూడా చేశారు. పది చోట్ల అప్పట్లో ఐదేసి ఎకరాల చొప్పున రవాణా శాఖకు రెవెన్యూ శాఖ భూములు ఇచ్చినా దీనికి సంబంధించిన ప్రతిపాదన ఎక్కడి వరకు వచ్చిందనేది ఎవరికీ తెలియకుండా వుంది. కొన్నిచోట్ల ఈ భూములు అన్య క్రాంతం కాగా ఇంకొన్ని చోట్ల ఖాళీగా వున్నాయి. గతంతో పోలిస్తే ప్రస్తుతం ట్రావెల్స్ బస్సులు వందల సంఖ్యలో నిత్యం రాకపోకలు సాగిస్తుండడంతో వీటిని జంట నగరాలలో పూర్తిగా నిషేధించాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు. ఒకవేళ కుదరకుంటే రాత్రి 11 గంటలు లేదా 12 గంటల తరువాత వచ్చే విధంగా చూ డాలని వారు కోరుతున్నారు. ఇదే సమయంలో ట్రావెల్స్ నిర్వాహకులు నగరంలో ఎక్కడపడితే అక్కడ ఏర్పాటు చేసుకున్న పికప్ పాయింట్లను వెంటనే తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. ట్రావెల్స్ బస్సుల కోసం ఆయా ప్రాంతాలలో వున్న మైదానాలు, ఇతర విశాల ఖాళీ ప్రాంతాలను తాత్కాలిక ప్రాతిపదికన కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు

## 24న ఎపి, తెలంగాణపై కేంద్ర హోంశాఖ కీలక సమావేశం

### హాజరుకావాలంటూ 2 రాష్ట్రాల సిఎస్‌లకు సమాచారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 21:** ఏపీ,తెలంగాణ మధ్య విభజన సమస్యల పరిష్కారానికి మరో కీలక అడుగు పడింది. తెలుగు రాష్ట్రాల విభజన జరిగి పదేళ్లయినప్పటికీ,ఇంకా అనేక అంశాలు ఓ కొలిక్కి రావాల్సి ఉంది. ఈ ఆపరిష్కృత అంశాలపై కేంద్ర హోం శాఖ చొరవ తీసుకుని సమావేశాలను ఏర్పాటు చేస్తోంది. ఈ క్రమంలో ఈనెల 24న కేంద్ర హోం శాఖ అధ్వర్యంలో కీలక సమావేశం ఏర్పాటు కానుంది. మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ సమావేశంలో ఏపీ,తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొననున్నారు. ఇరు రాష్ట్రాలకు చెందిన వివిధ మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొనే ఈ సమావేశానికి హాజరు కావాలని రెండు తెలుగు రాష్ట్రాల సిఎస్‌లకు హోం శాఖ సమాచారం ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని 13వ షెడ్యూలులో అప్పటి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పురోగతిపై చర్చించేందుకు కేంద్ర హోం శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో జరిగే సమావేశానికి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఈనెల 24న ఢిల్లీ వెళ్ల నున్నారు. విభజన చట్టంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు విద్య,మౌలిక సౌకర్యాల కల్పనకు సంబంధించి ఏడు హామీలను పొందుపరిచింది. పదేండ్ల వ్యవధిలో వీటిని కల్పించాలని చట్టంలో నిర్దేశించడంతో వాటి ప్రొగ్రెస్‌పై కేంద్ర హోం కార్యదర్శి నేతృత్వంలో జరిగే ఈ సమావేశంలో సంబంధిత కేంద్ర శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులు వివరించనున్నారు. తెలంగాణలో ట్రైబల్ యూనివర్సిటీ,బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీలను నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం అప్పట్లో హామీ ఇచ్చింది. ఇందుకు అవసరమైన నిధులను కూడా కేంద్ర ప్రభుత్వమే సమకూర్చేలా స్పష్టత ఇచ్చింది. వీటిపై రాష్ట్ర,కేంద్ర అధికారులు ఈ సమావేశంలో సమీక్ష చేయనున్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు కూడా గిరిజన విశ్వవిద్యాలయం (సెంట్రల్ యూనివర్సిటీ హోదా) ఏర్పాటు చేసేలా అప్పటి కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలో హామీ ఇచ్చినా 2019 నాటికే ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర ప్రభుత్వం గెజిట్ జారీ చేసింది. మొత్తం రూ.825 కోట్లను కేంద్ర ప్రభుత్వం తరపున అందించేలా హామీ ఇచ్చి ఆ ఆర్థిక సంవత్సరంలోనే రూ.400 కోట్లను మంజూరు చేసింది.

కానీ తెలంగాణ గిరిజన విశ్వవిద్యాలయానికి మాత్రం గతేడాది అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రకటన చేసి డిసెంబర్‌లో విభజన చట్టం అమలులోకి వచ్చిన తొమ్మిదిన్నరేండ్ల తర్వాత) నోటిఫికేషన్ ఇచ్చింది. కానీ నిర్దిష్టంగా ఎంత మొత్తంలో నిధులు ఇవ్వనున్నది మాత్రం వెల్లడించలేదు. కాజీపేటలో రైల్‌కోచ్ ఫ్యాక్టరీని నెలకొల్పనున్నట్లు చట్టంలో పేర్కొన్నా దాన్ని పీరియాడికల్ ఓవర్ హాలింగ్ వర్క్‌షాపు స్థాయికి మాత్రమే కేంద్ర ప్రభుత్వం పరిమితం చేసింది. గడిచిన పదేండ్లలో రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు కోచ్ ఫ్యాక్టరీ కోసం కేంద్రానికి విజ్ఞప్తులు చేసింది. ఇటీవల సిఎం రేవంత్‌రెడ్డి... ప్రధాని నరేంద్రమోడీకి, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాకు ఈ విషయాన్ని విజ్ఞప్తి చేశారు. ఇక బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పడానికి చొరవ తీసుకోనున్నట్లు అప్పటి కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలో స్పష్టమైన హామీ ఇచ్చింది. కానీ ఆర్థికంగా సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ మెకాన్(మెటలర్జికల్ అండ్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ లిమిటెడ్) నివేదికలో స్పష్టం చేసింది. బయ్యారం పరిసర ప్రాంతాల్లో లభ్యమయ్యే ముడి ఇనుములో నాణ్యత తక్కువగా ఉన్న కారణంగా కేవలం పిల్లెట్ల తయారీకి మాత్రమే పనికొస్తుందని పేర్కొన్నది. గత రాష్ట్ర ప్రభుత్వం చత్తీస్‌గఢ్‌లోని బైలదిల్లా గనులతో అనుసంధానం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి అవసరమైతే రైలు అనుసంధానం కోసం రెండు ప్రభుత్వాలు సంయుక్తంగా ఖర్చును భరించేలా సూచించింది.

కానీ ఆ ప్రతిపాదనలకు ఎలాంటి పురోగతి లేదు. కాగా, కేంద్ర హోం శాఖ ఈనెల 24న నిర్వహించే సమావేశానికి కేంద్ర వ్యవసాయ శాఖ,మానవ వనరుల అభివృద్ధి శాఖ,ఇనుము-ఉక్కు మంత్రిత్వ శాఖ, విద్యుత్ శాఖతో పాటు బొగ్గు మంత్రిత్వ శాఖ,ఉపరితల రవాణా శాఖ, రైల్వే మంత్రిత్వ శాఖ తదితర విభాగాల అధికారులు హాజరు కానున్నారు.

### చేపల చెరువు విషయమై మిన్‌పూర్‌లో ఉద్రిక్తత

## గ్రామస్థులు వర్సెస్ ముదిరాజ్‌లు

### ఇరువర్గాలను సమన్వయపర్చిన అధికారులు

**పుల్‌కల్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా పుల్‌కల్ మండల పరిదిలోని మిన్‌పూర్‌లో చేపల చెరువు విషయంలో గ్రామస్థుఉ, ముదిరాజ్‌ల మధ్య వివాదం చోటుచేసుకుంది. గ్రామంలోని చెరువులు, కుంటల్లో చేపలు పట్టుకునే విషయమై గత జూన్‌లో తలెత్తిన వివారం చిలికి చిలికి గాలివానా మారింది. గడిచిన 5 మాసాలుగా గ్రామంలో ఆయా వర్గాల మధ్య పరిస్థితి ఉప్పునిప్పులా తయారయింది. గ్రామంలో ఏ చిన్న గొడవ జరిగిన దానిని గ్రామస్థులు వర్సెస్ ముదిరాజ్ ఘర్షణకు దారి తీస్తోంది. ఎప్పటి లాగే ఆదివారం రాత్రి ఇద్దరు వ్యక్తుల మధ్య ఉన్న వ్యక్తిగత వైరంతో జరిగిన గొడవ సోమ వారంఉదయం కల్లు దుకాణంలో తలెత్తిన మరో వివాదం గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులకు దారి తీశాయి. గ్రామం లో అర్ధరాత్రి నుంచి పోలీసు బలగాలు పికె టింగ్ నిర్వహించారు. సోమవారం అందోల్-జోగిపేట ఆర్‌డిఓ పాండు, పుల్కల్ తహసీల్దార్ కృష్ణ, సంగారెడ్డి డిఎస్‌పి సత్తయ్య, జోగి పేట, కొండాపూర్ సిఐలు అనిల్‌కుఆర్, చంద్రయ్య, సంగారెడ్డి మహిళ పోలీసు ఠాణా సిఐ ప్రమీల, స్థానిక ఎస్ఐ పాటిల్ క్రాంతి కుమార్, మత్యశాఖ పీడి నర్సింహారావు గ్రామానికి చేరుకుని ప్రజలతో సమావేశం అయ్యారు.

## గ్రూప్1 మెయిన్స్ అభ్యర్థులకు సిఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 21:** రాష్ట్రంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'గ్రూప్1 మెయిన్స్ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులకు నా శుభాకాంక్షలు, ఎటువంటి ఆందోళన చెందకుండా పూర్తి ఏకాగ్రతతో పరీక్షలు రాయండీ అని సూచించారు. ఈ పరీక్షల్లో మీరు విజయం సాధించి తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని సిఎం రేవంత్‌రెడ్డి తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## ఎయిర్‌ఇండియా విమానాల్లో ప్రయాణించవద్దు

### సిక్కువేర్పాటువాద నేత గురుపత్వంత్‌సింగ్ పన్ను విడియో

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** దేశంలో గడచిన కొన్ని రోజులుగా విమానాలకు వరుసగా బాంబు బెదిరింపులు రావడం అందోళన కలిగిస్తోంది. ఈక్రమంలోనే ఖలిస్థానీ వేర్పాటువాది గురుపత్వంత్‌సింగ్ పన్ను ఎయిర్ ఇండియాకు హెచ్చరికలుచేసారు. నవంబరు ఒకటినుంచి 19 తేదీలమధ్యలో ఎయిర్ ఇండియా విమానాల్లోప్రయాణించవద్దని ఆతడు హెచ్చరించారు. భారత్‌లో సిక్కు వ్యతిరేక అల్లరు జరిగి 40 ఏళ్లు కావసునతన్న సందర్భంగా ఎయిర్ ఇండియా విమానాలపై దాడిజరిగే అవకాశం ఉందని పన్ను చెప్పాడు. అందులో ఆయా తేదీల్లో ఆసంస్థ విమానాల్లోప్రయాణించవద్దని ఒక విడియో సందేశం విడుదలచేసాడు. కాగా పన్నూ ఇలాంటి హెచ్చరికలు చేయడం ఇదేమీ తొలిసారికాదు. గత నవంబరులోనూ ఇలాంటి విడియో విడుదలచేసాడు.

## పామాయిల్‌తో అధిక లాభాలు

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త :** పామాయిల్ సాగను చేపట్టడం ద్వారా రైతులకు అధిక లాభాలు వస్తాయని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. పత్తి, మిర్చి స్థానంలో పామాయిల్‌ను సాగు చేసినట్లయితే రైతులకు లాభసాటిగా ఉంటుందని చెప్పారు. గుర్రలపాడులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుత వానాకాలం సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల ఎకరాల్లో పత్తి సాగైందన్నారు. అయితే రాష్ట్రంలో వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఈసారి పత్తి దిగుబడి తగ్గిందని వెల్లడించారు. తెలంగాణలోని రైతులు సంప్రదాయ పంటల నుండి ఉద్యాన పంటల వైపు మళ్లేలా చూడాలని సూచించారు. రాష్ట్ర వ్యాపితంగా పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మార్కెటింగ్, రెవెన్యూ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇదే సమయంలో మద్దతు ధరలు లేకుండా దోపిడీకి పాల్పడి కొనుగోళ్లలో పత్తి రైతులను ఇబ్బందులకు గురి చేసి చేసినట్లయితే అటువంటి వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా పత్తి రైతులను మోసం చేసే దళారులపై కూడా చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## అసభ్యంగా ప్రవర్తించిన ఉన్మాది అరెస్టు

**హైదరాబాద్ (పంజగుట్ట), అక్టోబరు 21, ప్రభాతవార్త:** మహిళలను చూసి వారిపట్ల తీవ్ర అసహ్యంగా ప్రవర్తించిన యువకుడిని పోలీసులు అరెస్ట్ చేసి కటకటాలపాలు చేశారు. సమాజంలో ముఖ్యంగా మహిళల పట్ల అత్యంత జుగుత్సాకరంగా ప్రవర్తించిన ఆ వ్యక్తి కదలికలను ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసి అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..కరీంనగర్ జిల్లా రామగుండంకు చెందిన భూత్కూరి రమేష్(34) గత కొంత కాలంగా నగరంలోనరి షేక్‌పేట ప్రాంతంలో ఉంటూ ఓ ప్రఖ్యాత సంస్థలో చెఫ్‌గా పనిచేస్తున్నాడు. ఇతని భార్య గత కొంతకాలంగా దూరంగా ఉంటున్నది. దీంతో మొబైల్ ఫోన్‌లో బూతు చిత్రాలను తిలకిస్తూ తనకెదురైన మహిళల పట్ల అసభ్యకర రీతిలో మానవమృగంలా ప్రవరినతంచసాగాడు. ఇదే కోవలో ఈనెల 16 వ తేదీన స్కూటర్‌పై కూర్చొని ఎదురుగా ఉన్న షోరూంలో మహిళలవైపు అసభ్యంగా, వెకిలిగా చూడడం ప్రారంభించాడు. ఈ సమయంలో అకస్మాత్తుగా ప్యాంట్‌జిప్ తీసి మహిళల వైపు తిరిగి నీచంగా చేయరాని పనులు చేశాడు. ఈ దృశ్యాలన్నీ ఎదురుగా ఉన్న సీసీ కెమరాలలో నిక్షిప్తమయ్యాయి. దీంతో ఎదురుగా ఉన్న దుకాణంలోని మహిళా సిబ్బంది తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనకు ముందు షేక్‌పేటలోని ఇంటర్నేషనల్ స్కూల్ పక్కనే బస్‌స్టాప్‌లో ఇలాగే వ్యవహరించాడని పోలీసులకు ఆలస్యంగా తెలిసింది. రెండురోజుల్లో ఇలాంటి కేసులు నమోదు అవుతుండడంతో ఫిలింనగర్ పోలీసులు ఈ విషయమై సీరియస్‌గా దృష్టిపెట్టారు. ఆయా ప్రాంతాలలో సీసీ టీవీ ఫుటేజ్‌లను పరిశీలించి బ్లాక్ కలర్ యాక్టివాలో వెళుతున్న పలువురిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ క్రమంలో నిందితుడిని పోలీసులు కనుగొని విచారించగా తానే ఆ చండాలపు పనిచేసినట్లు అంగీకరించాడు. తన భార్య దూరంగా ఉండడంతో తాను ఆరునెలల నుంచి ఫోర్న్ వీడియోలు చూస్తూ ఈ విధంగా చేశానని పోలీసుల ముందు అంగీకరించాడు. పోలీసులు అతని ఫోన్‌ను పరిశీలించగా ఫోన్‌మొత్తం బూతు బొమ్మలతో నిండిపోయి ఉంది. ఈ నిందితుడిని పట్టుకోవడానికి పోలీసులు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిపై పలు సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

# పెళ్లి చేసుకోండి..16 మంది పిల్లల్ని కనండి

### సామూహిక వివాహ వేడుకల్లో తమిళనాడు సిఎం స్టాలిన్

### కేంద్రం తెచ్చే డీలిమిటేషన్‌పై సెటైర్లు



**చెన్నై, అక్టోబరు 21:** కొత్తగా పెళ్లిచేసుకునే జంటలు ఎక్కువమంది పిల్లల్ని కనాలని తమిళనాడు సీఎం ఎంకెస్టాలిన్‌కోరారు. ప్రస్తుత పరిస్థితుల దృష్టాయ 16 రకాల సంపదలకు బదులుగా 16 మంది పిల్లల్ని కనాల్సిన సమయం వచినచందని అన్నారు. ఆరాష్ట్ర హిందూమత, ధర్మాదాయ శాఖ సోమవారంనిర్వహించిన సామూహిక వివాహాల కార్యక్రమంలోపాల్గొన్న సీఎం స్టాలిన్ సమక్షంలో 31 జంటలకు వివాహం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా పెళ్లయిన జంటలు ఎక్కువమంది పిల్లలను కనాలని సూచించారు. 16 మంది పిల్లలను కనాల్సినపరిస్థితి ఉందన్నారు. పూర్వకాలంలో కొత్తగా పెళ్లయిన జంటలు 16 రకాల సంపదలుపొందాలని పెద్దలు ఆశీర్వదించేవారని సీఎం స్టాలిన్ గుర్తుచేసారు. మీకు 16 కలిగి సుభిక్షంగా జీవించాలని పెద్దలుకోరుకునేవారు. అంటే 16 మంది పిల్లలుకాదు 16 రకాల సంపదలను సూచిస్తోంది. వీటిని ఆవు, ఇల్లు, భార్య, పిల్లలు, విద్య, జిజ్ఞాస, జ్ఞానం, క్రమశిక్షణ, భూమి, నీరు వయసు, వాహనం, బంగారం ఆస్తి, పంట ప్రశంసలు అని రచయిత విశ్వనాథన్ తన పుస్తకంలో పేర్కొన్నారని తెలిపారు. మరో వైపు కొత్త జంటలను 16 రకాల సంపదలు పొందాలన ఇఇపుడు ఎవరూ ఆశీర్వదించడంలేదన్నారు. తగినంత సంతానం కలిగి సుఖంగా జీవించాలని మ ఆత్రమే అనుగ్రహిస్తారని చెప్పారు. అయితే పార్లమెంటరీ నియోజకవర్గాలను తగ్గించే అవకాశం ఉన్నదన్నారు. మీరు ఆశ్చర్యపోయేలా 16 మంది పిల్లలను మనం కలిగి ఉండాలన్న దుస్థితి రావచ్చని, ఈ విషయం మరిచిపోవద్దని అన్నారు. ఎపి సిఎం చంద్రబాబు కూడా ఇలాంటి వ్యాఖ్యలే ఇటీవలచేసారు. జనాభా సమతుల్యతపై వృద్ధాప్య జనాభా ప్రభావంపై ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. ఈ నేపథ్యంలోకుటుంబాలు ఎక్కువమంది పిల్లలను కలిగి ఉండాలని కోరారు. ఇద్దరులేదా అంతకంటే ఎక్కువమంది పిల్లలు ఉన్న వ్యక్తులు మాత్రమే స్థానిక సంస్థల్లో పోటీకి అనుమతించే చట్టాన్ని తెచ్చేందుకు తమ ప్రభుత్వం ప్లాన్‌చేస్తోందన్నారు. స్టాలిన్‌వ్యాఖ్యల వెనుక పునర్విభజన దుమారం ఉంది. ప్రస్తుత లోక్‌సభ సీట్లను 543నుంచి 753సీట్లకు పెంచాలన్న లక్ష్యంతో నియోజకవర్గాల పునర్విభజన 2026లో జరుగుతుంది. వీటిలో ఎక్కువగా లాభపడేది ఉత్తరాది రాష్ట్రాలేనని స్టాలిన్ వాదన.

# పూడికే పుత్తడి!

>> ఇసుక ఉంటుందని మనకు మేడిగడ్డ బ్యారేజి అనుభవాలు తెలుపుతున్నాయి. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ఎంపిక చేసిన 18ప్రాజెక్టుల గరిష్ఠ నీటినిలుపుకొకే సామర్థ్యం 222.90టిఎంసిలు కాగా పూడిక కారణంగా ప్రస్తుతం 167.70టిఎంసిలకు గరిష్ఠనీటి నిల్వ సామర్థ్యం పడిపోయింది. శ్రీరామసాగర్ ప్రాజక్టు పూడిక కారణంగా 31.52టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యం కోల్పోయింది. శ్రీరామసాగర్ ప్రారంభంలో 112టిఎంసిల నీటిని నిలుపుకొనేది ప్రస్తుతం 80టిఎంసిలకు నీటినిల్వ సామర్థ్యం చేరుకొంది. దీనితో ఆయకట్టు మధ్యప్రాంతాలకు కూడా సాగు నీరు అందని పరిస్థితి దాపురించింది.

నిజామ్‌సాగర్ గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం 29.71టిఎంసిలు కాగా ప్రస్తుతం అందులో 11.33టిఎంసిల సామర్థ్యంలో పూడిక వచ్చి చేరింది. ప్రస్తుతం అందులో గరిష్ఠంగా 18.38టిఎంసిల నీరు మాత్రమే నిలుపుకొనే వీలు ఉంది. ప్రియదర్శిని జూరాలలో గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం 11.94 టిఎంసిల నీరు ఒకప్పుడు నిలుపుకొనే అవకాశం ఉండేది ప్రస్తుతం అందులో 2.29 టిఎంసిల మేరకు పూడిక చేరడంతో దాని గరిష్ఠ నీటి నిల్వసామర్థ్యం 9.65టిఎంసిలకు చేరింది. కడెం గరష్ఠ నీటి నిలుపుకొనే సామర్థ్యం 7.6టిఎంసిలు కాగా అందులో ప్రస్తుతం గరిష్ఠంగా 4.69టిఎంసిలు మాత్రమే నీటిని నిలువ చేసుకొనే అవకాశం ఉంది. 2.90టిఎంసిల మేరకు పూడిక వచ్చి చేరింది. ప్రస్తుతం ప్రభుత్వం పూడిక తీయాలని ప్రాధాన్యతగా పెట్టుకొన్న ప్రాజెక్టులలో 40.97టిఎంసిల నీటి సామర్థ్యంలో పూడిక వచ్చిచేరింది. ఎగువ మానేరులో 1టిఎంసి మేరకు పూడిక వుంది. రాళ్ళవాగులో 0.18టిఎంసి సామర్థ్యంలో పూడిక వుంది. వైరలో 0.97టిఎంసిలు, పోచారంలో 0.89టిఎంసిలు, స్వర్ణప్రాజెక్టులో 0.45 టిఎంసి, రామడుగులో 0.29టిఎంసి, డిండిలో 0.62టిఎంసి లక్నవరం 0.41టిఎంసిలు, మత్తడివాగు 0.1,కోయిల్‌సాగర్ 0.39,ఎన్టీఆర్‌సాగర్ 0.06 టిఎంసి నీటి సామర్థ్యం మేరకు పూడిక వచ్చి చేరింది. బాగారెడ్డి సింగూర్ ప్రాజెక్టులో 0.73టిఎంసి మేరకు పూడిక వచ్చి చేరింది. కుమరంభీం ప్రాజెక్టులో 0.84టిఎంసిల మేరకు పూడికతో గరిష్ఠనీటి నిల్వ సామర్థ్యం 9.51కి పడిపోయింది. ప్రస్తుతం 18 ప్రాజెక్టులలో గరిష్ఠనీటినిల్వ సామర్థ్యం 22.95శాతంకు పడిపోయింది.

**ఆయకట్టు చివరివరకు బంగారు పంటలకు బాటలు**

పూడిక తీయడం వల్ల ఆయకట్టు చివరి వరకు నీటి పారకం పెరగడంతోపాటు తెలంగాణ రైతాంగం నేల తల్లి నుంచి బంగారం పండించే అవకాశం ఉంది. పంట విస్తీర్ణం పెరగడంతోపాటు వివిధ పంటలు సాగు చేసేందుకు వీలవుతుంది. మరోవైపు తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు సీనరేజీ ఆదాయం కూడా పెరుగుతుంది. కేవలం ప్రాజెక్టు పూడికల్లో ఇసుక మాత్రమే కాదు మట్టి ఇతర వ్యర్థాలు ఉంటాయి వాటిని ఇటుక బట్టీలకు విక్రయించడం ద్వారా ఆదాయం పొందే అవకాశం ఉంది. ఒక క్యూబిక్ మీటరు ఇసుకలో 2.4 మె.టన్నుల ఇసుక ఉంటుంది. క్యూబిక్ మీటరుకు రూ.900 సీనరేజి చార్జీ కింద మినరల్ డిపార్టుమెంట్‌కు చెల్లిస్తారు. ఉదాహరణకు మనం 35టన్నుల ఇసుకను కొనుగోలు చేయాలంటే తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు మె.టన్ను ఇసుక రూ.375 రూపాయలు చొప్పన 13125 రూపాయలు చెల్లించడంతోపాటు సిజిఎస్‌టి 329రూపాయలు, ఎస్‌జిఎస్‌టి 329రూపాయలు(ఇసుక కొనుగోలుకు 2.5శాతం జిఎస్‌టి) ,సర్వీస్ టాక్స్ మెట్రిక్ టన్నుకు ఐదు రూపాయలు చొప్పన రూ.175రూపాయలు, రోడ్ డ్యామేజి పన్ను 250రూపాయలు తూకం చార్జీలు100 రూపాలు సర్వీసు చార్జీలు, రోడ్‌డ్యామేజి చార్జీలు,తూకం చార్జీలు చెల్లించినందుకు 9శాతంచొప్పున మరోమారు జిఎస్‌టి ని సెంట్రల్ కోసం 48రూపాయలు, స్టేట్‌కు 48రూపాయలు దండుగ చెల్లించాల్సి ఉంటుంది. 18 ప్రాజెక్టులలో సుమారు 19లక్షల క్యూబిక్ మీటర్ల మేరకు ఇసుక వస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇసుక నుంచి కాసులు పిండుకొనేందుకు పూడిక ఒక వరంగా మారబోతున్నది. ప్రస్తుతం అధునాత యంత్రాలతో పూడిక నుంచి మట్టిని మేలిరకం ఇసుకను వేరు చేసే అవకాశం ఉండటంతో గ్లోబల్ టెండర్ ద్వారా పూడిక తీసివేతకు అడుగులు వేయడానికి ప్రభుత్వం అడుగలు వేస్తున్నది. ఈనెల 26 జరిగే కేబినెట్ సమావేశంలో పూడిక పై ఒక నిర్ణయం తీసుకొనే అవకాశం కూడా ఉంది.

